ఊసరవెల్లి నాయకులకు బుద్ధి చెప్పాలి

- అభివృద్ధి చేసిన వారిని గుర్తించి ఆదరించాలి
- ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్

కోదాడ టౌన్, నవంబర్ 25 : ఊసరవెల్లిలా పార్టీలు మారే నాయకులకు బుద్ధి చెప్పాలని బీఆర్ఎస్ కోదాడ అభ్యర్థి, ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ కోరారు. పట్టణంలోని పలు వార్డుల్లో శనివారం ఆయన బీఆర్ఎస్ నియోజకవర్గ మాజీ ఇన్చార్జి కన్మంతరెడ్డి శశిధర్‌రెడ్డితో కలిసి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోరాడి తెచ్చుకున్న తెలంగాణ అభివృద్ధి దిశగా సాగుతున్న తరుణంలో కొన్ని విశ్చిన్న శక్తులు అభివృద్ధికి అడ్డుపడి మనల్ని గోస పెట్టాలని చూస్తున్నాయని విమర్శించారు. తెలంగాణ రాక ముందు నియోజకవర్గాన్ని అసమర్థులు పరిపాలించి అభివృద్ధికి నోచుకోకుండా చేశారన్నారు. గత ఐదేండ్లు పరిపాలించిన కాంగ్రెస్ నాయకురాలి పాలనలో ఈ ప్రాంతం అభివృద్ధికి నోచుకోలేదన్నారు. ప్రజలకు సేవ చేయాలటే సర్వం త్యాగం చేసి అహర్నిశలు పని చేయలి గానీ కాంగ్రెస్ నాయకుల మాదిలి మధ్యలో వదిలేసి వెళ్లకూడదన్నారు. కరోనా కష్టకాలంలో ప్రజల వెంట మీ బిడ్డగా తానుంటే.. ప్రస్తుతం ఓట్ల కోసం వచ్చే నాయకులు ఎక్కడికి పోయారని ప్రశ్నించారు. తాను ఎమ్మెల్యే అయ్యాక ఈ కోదాడ ప్రాంతానికి కొత్త వన్నెను తెచ్చానన్నారు. వాడ వాడలా రోడ్లు, డ్రైనేజీలు పూర్తి చేసి కోదాడను సుందరంగా మార్చానన్నారు. కాంగ్రెస్ వారికి 11సార్లు 55ఏండ్లు అవకాశమిస్తే తట్టెడు మట్టి పోయలేదన్నారు. కాంగ్రెస్‌లో అందరూ ముఖ్యమంత్రులేనని కుర్చీ పంచాయితీ పెట్టుకుని తన్నుకునే వారు మనకేం చేస్తారని ప్రశ్నించారు. కోదాడలో బీఆర్ఎస్ గెలుపు ఖాయమైందన్నారు. చైతన్యవంతమైన కోదాడ ప్రజలు నిరంతరం అభివృద్ధి చేస్తున్న బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని ఆదరించాలని కోరారు. బీఆర్ఎస్ మ్యానిఫెస్టో అన్ని వర్గాలకు న్యాయం చేసేదిలా ఉందన్నారు. వచ్చే ఎన్నికలో తనను మరోసారి ఆదరిస్తే మరింత గొప్పగా తీర్చిదిద్దుతానని హామీనిచ్చారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ వనపర్తి శిరీషాలక్ష్మీనారాయణ, వైస్ చైర్‌పర్సన్ వెంపటి పద్మామధుసూదన్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సత్తిబాబు, పట్టణాధ్యక్షులు చందు నాగేశ్వర్‌రావు, కౌన్సిలర్లు, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

ఎన్నికల ప్రచారంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్

ప్రచారానికి హాజరైన జనం

సంక్షేమ ప్రభుత్వానికి మరో అవకాశం ఇవ్వాలి

- నియోజకవర్గ వ్యాప్తంగా బీఆర్ఎస్ నాయకుల ప్రచారం

నడిగూడెంలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

అనంతగిరి : వసంతాపురంలో ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

నడిగూడెం : ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్‌ను మరోసారి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతూ మండల కేంద్రంలో బీఆర్ఎస్ నాయకులు శనివారం ఇంటింటి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలే బీఆర్ఎస్‌ను మరోసారి గెలిపిస్తాయన్నారు. కార్యక్రమంలో పార్టీ మండల ప్రధాన కార్యదర్శి బడేటి చంద్రయ్య, అనంతుల మహేశ్, బోనగిరి ఉపేందర్, మేకల గంగరాజు, ఖలీల్ అహ్మద్, దున్నా సుధాకర్, మేకల వీరబాబు, బొల్లం శ్రీను, ధనయ్య, దాసరి శ్రీను, వెంకటేశ్వర్లు, కన్నెబోయిన మురళి, సైదేశ్వరరావు, జలీల్, రఫీ పాల్గొన్నారు.

అనంతగిరి : మండలంలోని వాయిలసింగారం, వసంతాపురం గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు శనివారం ఇంటింటి ప్రచారం చేశారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు బుర్ర రజిత, పులిగండ్ల శ్రీనివాస్‌రావు, ఉప సర్పంచ్ నాగరాజు, బీఆర్ఎస్ నాయకులు హనుమంతు, వెంకటేశ్వర్లు, కొల్లు సుబ్బారావు, బుర్ర వెంకటేశ్వర్లు, వెంకన్న పాల్గొన్నారు.

మునగాల, నవంబర్ 25 : ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతూ మండలంలోని పలు గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు శనివారం ఇంటింటి ప్రచారం చేశారు. మండలంలోని విజయరాఘవాపురం, కలకోవ గ్రామాల్లో నిర్వహించిన ప్రచారంలో పార్టీ మండలాధ్యక్షుడు తొగరు రమేశ్ పాల్గొని మాట్లాడారు. ఎమ్మెల్యే మల్లయ్యయాదవ్ గెలుపునకు ప్రతి కార్యకర్త కృషి చేయాలన్నారు. మండలంలోని కలకోవ, గణపవరం, ఆకుపాముల గ్రామాల్లో ఆయా గ్రామాల సర్పంచులు సుజాత, విజయ, కేశగాని వెంకటేశ్వర్లు ప్రచారాల్లో పాల్గొని మాట్లాడారు. మండలంలోని జగన్నాథపురం, నర్సింహులగూడెం, రేపాల గ్రామాల్లో బీఆర్ఎస్ మైనార్టీ జిల్లా నాయకుడు ఖలీల్ అహ్మద్ ప్రచారం చేశారు. కార్యక్రమంలో రైతుబంధు కమిటీ మండలాధ్యక్షుడు సుంకర అజయ్‌కుమార్, మైనార్టీ నాయకులు మీరా, రంజాన్, జానీ, నర్రా ఇంద్రశేఖర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ రాధా, ఆయా గ్రామాల గ్రామశాఖ అధ్యక్షులు పాల్గొన్నారు.

మోతె : ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని పలువురు బీఆర్ఎస్ నాయకులు కోరారు. మండలంలోని పలు గ్రామాల్లో శనివారం ఆయన ఇంటింటా ప్రచారం చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ గుండాల గంగులు, వీరయ్య పాల్గొన్నారు.

మునగాల : విజయరాఘవాపురంలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు తొగరు రమేశ్

మోతె : రాఘవాపురంలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ కార్యకర్తలు

గులాబీ కండువా కప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న సుంకర అజయ్‌కుమార్

బీఆర్ఎస్‌లో చేరికలు

మునగాల, నవంబర్ 25 : ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ గెలుపునకు తమవంతు సహాయ సహకారులు అందించేందుకు వివిధ పార్టీల నాయకులు బీఆర్ఎస్‌లో చేరుతున్నారని రైతుబంధు సమితి మండలాధ్యక్షుడు సుంకర అజయ్‌కుమార్ అన్నారు. మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో శనివారం ఆయన సమక్షంలో విజయరాఘవాపురం గ్రామానికి చెందిన వివిధ పార్టీల వారు బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీలో చేరిన వారు ఎమ్మెల్యే మల్లయ్యయాదవ్ గెలుపునకు కృషి చేయాలని కోరారు. రాష్ట్రంలో కేసీఆర్ మూడోసారి ముఖ్యమంత్రి కావడం, మల్లయ్యయాదవ్ రెండోసారి ఎమ్మెల్యే కావడం ఖాయమన్నారు. పార్టీలో చేరిన వారిలో మాజీ వార్డు సభ్యులు సాంబ, ఎలమంద, సాయితో పాటు మరికొంతమంది ఉన్నారు. కార్యక్రమంలో పార్టీ మండలాధ్యక్షుడు తొగరు రమేశ్, మండల ఉపాధ్యక్షులు సోమపంగు సైదులు, సర్పంచ్ యశోదా రమేశ్, సహకార సంఘాల చైర్మన్లు కందిబండ సత్యనారాయణ, తొగరు సీతారాములు పాల్గొన్నారు.

అపరిచిత వ్యక్తులకు ఆశ్రయం ఇవ్వొద్దు

- ఎస్పీ రాహుల్ హెగ్డే

హుజూర్‌నగర్, నవంబర్ 25 : అపరిచిత వ్యక్తులకు ఆశ్రయం కల్పించవద్దని ఎస్పీ రాహుల్ హెగ్డే అన్నారు. సాధారణ తనిఖీల్లో భాగంగా శనివారం ఆయన హుజూర్‌నగర్ పోలీస్‌స్టేషన్‌లో రికార్డులు తనిఖీ చేశారు. పోలీస్ సిబ్బందితో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్నందున పౌరులకు మెరుగైన భద్రత, రక్షణకు కార్డన్ సెర్చ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రజలు వివాదాలకు దూరంగా ఉండాలని కోరారు. పోలీస్ సిబ్బందికి పలు సలహాలు సూచనలు చేశారు. నియోజకవర్గంలో చింతలపాలెం, పెదవీడు, మఠంపల్లి, దొండపాడు గ్రామాల్లో కార్డన్ సెర్చ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అనంతరం పట్టణంలో వాహనాల తనిఖీ చేశారు. ఆయన వెంట అడీషనల్ ఎస్పీ నాగేశ్వర్‌రావు, కోదాడ డీఎస్పీ ప్రకాశ్, హుజూర్‌నగర్, కోదాడ సీఐలు రామలింగారెడ్డి, రాము, సిబ్బంది పాల్గొన్నారు.

యాదగిరిగుట్టలో నిత్య పూజలు

గజ వాహనంపై స్వామివారి ఊరేగింపు

యాదగిరిగుట్ట, నవంబర్ 25 : యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి దివ్యక్షేత్రంలో కార్తీక మాసం శనివారం సందడి నెలకొంది. క్యూ కాంప్లెక్స్, క్యూలైన్లు, తిరు మాఢవీధులు, గర్భాలయ ముఖ మండపంలో భక్తులే దర్శనమిచ్చారు. ప్రధానాలయ ముఖ మండపంలో ఉత్సవమూర్తులకు సువర్ణపుష్పార్చన నిర్వహించారు. స్వామి, అమ్మవార్ల నిత్య తిరు కల్యాణోత్సవం వైభవంగా జరిపారు. తెల్లవారుజామున స్వామివారికి సుప్రభాత సేవ నిర్వహించి, తిరువారాధన, ఆరగింపు చేపట్టారు. స్వామివారికి నిజాభిషేకం, తులసి సహస్రనామార్చన, అమ్మవారికి కుంకుమార్చన, ఆంజనేయస్వామికి సహస్రనామార్చన చేపట్టారు. సుదర్శన ఆళ్వారులకు కొలుస్తూ హోమం జరిపారు. కల్యాణంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. సాయంత్రం వెండి మొక్కుజోడు, దర్బార్ సేవలు నిర్వహించారు. 785 మంది దంపతులు వ్రత పూజల్లో పాల్గొన్నారని ఆలయ అధికారులు వెల్లడించారు. పాతగుట్టలో ఆర్జిత పూజలు నిర్వహించారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు దర్శనాలు నిరాటంకంగా కొనసాగాయి. స్వామి వారిని సుమారు 30వేల మంది భక్తులు దర్శించుకున్నట్లు అధికారులు వెల్లడించారు. అన్ని విభాగాలను కలుపుకుని స్వామివారి ఖజానాకు రూ. 34,39,457 ఆదాయం సమకూరిందని ఆలయ ఈఓ ఎన్.గీత తెలిపారు.

శాంతినగర్ జడ్పీహెచ్ఎస్‌లో మాక్ పోలింగ్

అనంతగిరి, నవంబర్ 25 : మండలంలోని శాంతినగర్ జడ్పీహెచ్ఎస్‌లో శనివారం మాక్ పోలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో ఓటింగ్ ప్రక్రియ నిర్వహించారు. ఎన్నికల అధికారులుగా విద్యార్థులు సమీరా, ఈశ్వర్, ప్రణీత, మన్వర్, కావ్య వ్యవహరించారు. అనంతరం హెచ్ఎం మంగమ్మ మాట్లాడుతూ విద్యార్థి దశలోనే రాజ్యాంగం మనకు కల్పించిన హక్కులను తెలుసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు సత్యనారాయణ, జయ, శ్రీధర్, స్టాలిన్, బాలేమియా, నరేశ్, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.